## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 సంచిక : 355 మంగళవారం, మార్చి 19, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2






## ఉంగటూరు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్న

## జనసముద్రం న్యూస్ జర్నలిస్ట్

# పుట్టా కుమార్

**(ఏలూరు జిల్లా, జనసముద్రం న్యూస్,మార్చ్ 18)**

ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం లో రానున్న సర్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గా జనసముద్రం న్యూస్ బ్యూరో ఇంచార్జ్ పుట్టా కుమార్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.విద్యార్థి దశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఏ ఐ స్ ఫ్ విద్యార్థి విభాగం లో ఈయన జిల్లా అధ్యక్షులు గా సేవలు అందించి ఉన్నారు. టీడీపీ పార్టీ లో టి.న్.ఎస్.ఫ్ విద్యార్థి విభాగం లో మండల అధ్యక్షులు గా, ఐటీడీపి మండల అధ్యక్షులు గా పని చేసి ఉన్నారు.ప్రస్తుతం జర్నలిస్ట్ గా మరియు సమాచారా హక్కు చట్టం కార్యకర్తల ప్రతినిధి గా ప్రజలకు తన సేవలు అందిస్తున్నారు.ఉంగుటూరు లో మీడియా సమావేశం ఆదివారం అయన మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానని తెలిపారు.ఉంగుటూరు గ్రామం లో జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తన ప్రచారం మొదలుపెట్టారు. ప్రజలు యొక్క అశీసులు అయన కోరుకున్నారు.







## మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విద్యార్థులు.. యూనివర్శిటీలో ఉద్రిక్తత

**మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత**

**60 మంది విద్యార్థులను డీటైన్ చేయడమే కారణం**

**విద్యార్థులకు మద్దతుగా నిలిచిన మైనంపల్లి హన్మంతరావు**

హైదరాబాద్ లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులు ధర్నా చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... పరీక్షల్లో ఒకటి, రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన సుమారు 60 మంది విద్యార్థులను డిటైన్ చేశారు. దీంతో, వీరంతా ధర్మాకు దిగారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నారు. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. మరోవైపు యూనివర్శిటీలో ధర్నా చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు మద్దతుగా నిలిచారు.

## బీఆర్ఎస్‌లోకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. తాజాగా బీఎస్పీకి రాజీనామా చేసిన ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరనున్నారు. సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ ట్విట్టర్ వేదికగా..'నా రాజకీయ భవితవ్యంపై హైదరాబాద్‌లో ఆదివారం వందలాది మంది అభిమానులు, శ్రేయోభిలాషులతో మేధోమథనం జరిపాను. ఏ నిర్ణయం తీసుకున్నా నా వెంటే నడుస్తానని మాట ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు. తెలంగాణ విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వం, రాజ్యాంగ రక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం సోమవారం కేసీఆర్ సమక్షంలో ఆపార్టీలో చేరబోతున్నా. ఎక్కడున్నా బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని గుండెల్లో పదిలంగా దాచుకుంటా. వాళ్ల కలలను నిజం చేసే దిశగా పయనిస్తా' అంటూ పోస్టు పెట్టారు. ఇదిలా ఉండగా.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ఇక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రవీణ్ కుమార్ బీఎస్పీ తరఫున సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

## బీజేపీతో మా పొత్తును ముస్లిం సమాజం దూరదృష్టితో అర్థం చేసుకోవాలి: చంద్రబాబు



మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ నేడు టీడీపీ అధినేత చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిశారు. బీజేపీతో టీడీపీ కలిసిన అనంతరం ముస్లింలలో వైసీపీ అభద్రత భావం సృష్టించేలా ప్రచారం చేస్తోందని షిబ్లీ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు... తాను మాట్లాడిన వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎడిటింగ్ ద్వారా మార్పు చేసి వైసీపీ కుట్ర చేసిందని, ప్రచారంలో ఉన్న ఆ వీడియోలు తప్పు అని వివరించారు. త్వరలో ముస్లిం డిక్లరేషన్ ప్రకటించి ముస్లింలకు పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. అలాగే బీజేపీతో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కలిశామని, కాబట్టి ముస్లిం సమాజం దూరదృష్టితో తమను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బాసటగా ఉండాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## వైఎస్సార్‌సీపీలోకి విశాఖ టీడీపీ సీనియర్ నేత గంపల

**సతీసమేతంగా సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిక**



అమరావతి: విశాఖపట్నం టీడీపీ సీనియర్ నేత గంపల వెంకటరామచంద్రరావు (వాడబలిజ సామాజికవర్గం), ఆయన సతీమణి సంధ్యారాణిలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో సోమవారం వారు పార్టీలో చేరారు. విశాఖపట్నం టీడీపీ సౌత్, ఈస్ట్ ఎలక్షన్ ఇన్‌చార్జిగా రామచంద్రరావు పనిచేశారు. గతంలో ఏపీసీసీ జాయింట్ సెక్రటరీగా, ఏపీసీసీ ఓబీసీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన రామచంద్రరావు.. సెన్సార్ బోర్డు మెంబర్‌గా, పోర్ట్ ట్రస్ట్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.

### వైఎస్సార్‌సీపీలోకి డాక్టర్ కంచర్ల

విశాఖపట్నానికి చెందిన డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన.. ప్రస్తుతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆరిలోవ ప్రాంతంలో పట్టున్న నేతగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, వైజాగ్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్

## ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల

## అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అన్నారు జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి మార్చి 18 జనసముద్రం న్యూస్లక్ష్యం కోసం కనే కలలు కమ్మనివే,కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి,భయపడి ఆగిపోతే జీవితం ఎడారి,దాటి వెళ్లగలిగేతే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందనికాబట్టి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను,ఆలోచనలను గౌరవించి,విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు,కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని కోరారు.



# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రకటించారు

శేరిలింగంపల్లి మార్చ్ 18 జనసముద్రం న్యూస్ సబితా ఇంద్రారెడ్డి గారి నివాసంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధి,ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గే మల్లేశం,దయనంద్ గుప్తా,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్,మహేశ్వర్ రెడ్డి,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ గారిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహుస్తామన్నారు.పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.



# వి. ఎస్. ఆర్. లో సాంస్కృతిక వార్షికోత్సవాలు ప్రారంభం




జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 18: సింగపూర్ లోని వీ. .ఎస్ .ఆర్ డిగ్రీ కళాశాలలో వి.బి .జి .ఆర్ సంస్కృతిక వార్షికోత్సవాలను ప్రిన్సిపాల్ డాక్టర్: వి .వి .ఎన్ హనుమకుమార్ సోమవారం ప్రారంభించారు .సంస్కృతిక వార్షికోత్సవాల్లో భాగంగా ఆటలు, పాటలు ఉపన్యాస పోటీలు, డ్యాన్స్, వ్యాసరచన, వస్త్ర అలంకరణ ,వంటల పోటీలు, ఫిల్మ్ ఫెస్టివల్స్, వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమా లు చదువు, సంస్కారము, సంస్కృతికి సంబంధించిన అంశాలతో ముడిపడిన కార్యక్రమాలు ఉంటా యన్నారు. శారీరక, మానసిక ,వికాసానికి ఉపయో గపడతాయని అన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నాగరి గారి ప్రీతం నియామకం పట్ల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ హర్షం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 18: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నాగారి గారి ప్రీతం నియామకం పట్ల కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ నియామకం పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రీతం ఆధ్వర్యంలో ఎస్సీలను అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్తారని ధీమా వ్యక్తం చేశారు.

# మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన కమిటీల ఎన్నిక

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 18: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మహాజన సోషలిస్టు పార్టీ హుజురాబాద్ శాఖ ఎన్నికలు సోమవారం ఉదయం ఎం ఎస్ పి హుజురాబాద్ నియోజకవర్గ కార్యాలయంలో ఎం ఎస్ పి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ అధ్యక్షతన జరిగాయి. ఎంఎస్పి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా ఆళ్ళ కేశవులు , ఎం ఎస్ పి హుజురాబాద్ మండల కన్వీనర్ గా తునికి భాస్కర్, కో. కన్వీనర్లు గా బొడ్డు సంపత్, కల్వల వీరస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎస్ పి జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బీసీ,ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాల హక్కుల కోసం నిరంతరం మంద కృష్ణ మాదిగ పోరాడుతున్నారని ఆయన పోరాట ఫలితం గానే వితంతు, వృద్యాప్య, ఒంటరి మహిళ ల, దివ్యాంగుల పెన్షన్లు మరియు ఆరోగ్య శ్రీ పథకం అమలులో ఉన్నాయని అన్నారు. అందువల్ల ఎం ఎస్ పి పార్టీ ని బహుజనులంతా ఏకమై బలోపితం చేయాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సమస్య ను కృష్ణ మాదిగ మాత్రమే కేంద్ర ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రేణిగుంట సాగర్, ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లా ఇన్ ఛార్జ్ ఇంజం వెంకటస్వామి,



బిజెపి ఎస్సీ మోర్చా హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు బొరగాల సారయ్య , ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తుంగ ఆంజనేయులు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్, మోరే సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలి

## నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపాని అంజచారి

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 18 నాంపల్లి: డిండి ఎత్తిపోతల,నక్కలగండి ద్వారా నీరు అందించే దిశగా కిష్టారాయినిపల్లి, చర్లగుడెం ప్రాజెక్తులను త్వరితగతిన పూర్తిచేసి మునుగోడు మరియు దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని, నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపని అంజాచారి.సోమవారం నాంపల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తహశీల్దార్ ఇసాక్ కు నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్యచారి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి రాజకీయ లబ్ధి కొరకు ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని అనుమతులు పొందిన డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేయకుండా, చిత్తశుద్ధి లేకుండా కాలేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నిరుపయోగంగా మార్చారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆయన ఆరోపించారు. వర్షాలు లేక బోరు బావులు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు సాగు చేస్తున్న వరి పంటలు వేరుశనగ,



పుచ్చకాయ, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, పశుగ్రాసం లేక త్రాగడానికి నీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ సహాయ కార్యదర్శులు ఊరుపాక వెంకటయ్య నేతాళ్ళరాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య దండిగా వెంకటయ్య, బుషిపాక యాదయ్య, లక్ష్మయ్య ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎలక్ట్రోలర్ బాండ్ల వివరాలు వెంటనే ఇవ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్

దామరచర్ల మండలం.మార్చి 18.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఎస్ బిఐ ని ఆదేశించింది,కానీ బిజెపి పార్టీ ఒత్తిడితో ఇప్పటివరకు బాండ్ల వివరాలు సుప్రీంకోర్టు కు సమర్పించకపోవడం చూస్తుంటే ఎస్ బిఐ ఎంత నిర్లక్ష్యంగా ఉన్నదో స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు,ఎస్ బిఐ ప్రజల బ్యాంకు గా కాకుండా బిజెపి బ్యాంకుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్ బిఐ బేకాతరు చేయటం క్షమించరాని నేరమని అన్నారు.బిజెపి అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్ బిఐ ని కూడా తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు కనిపిస్తున్నది.ఎన్నికల బాండ్లతో లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిన బిజెపి తన బండారం బయటపడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించకుండా ఎస్ బిఐ పై ఒత్తిడి చేస్తున్నట్టు ఆయన ఆరోపించారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ బిఐ వెంటనే ఎన్నికల బాండ్లు వెల్లడించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్ బిఐ చైర్మన్ ను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల్ని రద్దు చేయడం నిర్బంధంతో కార్మికుల్ని దోపిడీ చేసే విధానాలు తీసుకురావడం జరిగిందని దేశ సంపదనంతా కార్పోరేట్ శక్తులకు బిజెపి మోడీ ప్రభుత్వం ద్వారా దార దత్తం చేసి పేదలనోళ్లు



కొట్టడానికి ప్రయత్నం చేసిందని విమర్శించారు,కార్పొరేట్ విధానాల్ని అమలు చేస్తూ వాళ్లకు మరింత సంపదను దోచుకోవడానికి సహకరించిన మోడీ ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మిక కార్మిక యువజన దళిత వ్యతిరేక విధానాల్ని అనుసరించడం జరిగిందని మోడీ పాలనలో దగాపడ్డ పేద వర్గాలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఇట్టి సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోజ్జ చిన్న వెంకులు,రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు,మండల కార్యదర్శి అందుగుల హనుమంతు,సిఐటి మండల కన్వీనర్ దయానంద్,నాయకులు బొడ్డు బాల సైదులు,శ్రీనివాస్,వెంకన్న,గోపి,ఖజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జిగా సాతూరి వెంకన్న నియామకం



ఎల్కతుర్తి మార్చి 18 జనసముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన సాతూరి వెంకన్న (దళిత రత్న అవార్డు గ్రహీత ) కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కోయించార్జిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య నియమించారని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తున్న వెంకన్న మాదిగ కో ఇన్ఛార్జిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి నా వంతుగా కృషి చేస్తానని వెంకన్న అన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగల పాత్ర చాలా కీలకంగా మారబోతుందని గెలుపోటములను శాసించే స్థాయిలో మాదిగల ఓట్లు ఉన్నాయని అన్నారు.



# సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా నల్ల రాజిరెడ్డి

ఎల్కతుర్తి మార్చి 18 జన సముద్రం ,(న్యూస్) సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నల్ల రాజిరెడ్డిని నియమిస్తూ సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారబత్తుల అనంత చారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ర రాజేశ్వర్ రెడ్డి ఉత్తర్వులుజారీ చేశారు.బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి రాష్ట్రప్రధాన కార్యదర్శి కర్ర రాజేశ్వర్ రెడ్డి హన్మకొండజిల్లా అధ్యక్షులు మదాసి ప్రశాంత్, భూషణ్ రవీందర్, రమేష్ లకు నల్ల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ సేవా సమితి పై ప్రజల్లోచైతన్యం కలిగించేందుకు, సమాచారాన్ని స్వీకరించడంలో, సమాచారాన్ని తెలపడంలో తన వంతు సహాయక సహకారాలను ప్రజలకు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.







# లోక్ సభ ఎన్నికల్లో... -అవినీతి హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి

## -పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్

## -కోల్ కతాలో ప్రారంభమై ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

జన సముద్రం న్యూస్ మార్చ్ 18: కలకత్తా: లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.



## బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది

## పొనుగోటి అంజన్ రావు

జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 18 బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు అన్నారు.నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారంనాడు సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాలల హక్కులను కాపాడే బాధ్యత కేవలం కమిషన్ పైనే కాకుండా ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లా చైల్డ్ లైన్ పనిచేస్తుందని, 1098 కి ఫోన్ చేయడం ద్వారా సత్వర న్యాయం అందుతుందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన పిల్లలకు ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లలు ఎలాంటి దుష్ప్రభావాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు మరియు సంరక్షకులు చూడాలని సూచించారు. బాలలందరికి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులు ఉంటాయని తెలిపారు. విద్యార్థులందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో బాగా చదివి, ఉన్నత లక్ష్యాలతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ సభ్యులు డాక్టర్ సయ్యద్ మతిన్ అహ్మద్, మండల విద్యాధికారి గురువారావు, జిల్లా బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఈద భాస్కర్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పరీక్షల సరళని పరిశీలించిన

## జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 18, ఇవాళ నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల సరళిని మహబూబాబాద్ పట్టణం భవానినగర్, ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్లో పరిశీలించిన జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి జిల్లాలో (49) సెంటర్లలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా (8191) విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించి, పరీక్షా కేంద్రాల వద్ద (144) సెక్షన్ విధించడం జరిగిందని అన్నారు.పరీక్షల ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరియైన భద్రత మధ్య ఎస్కార్టుతో తరలించాలని చీఫ్ సూపర్డెంట్, పోలీస్ సిబ్బంది, సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు. ఈ పరీక్షా కేంద్రాల తనిఖీలలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వరరావు, కిరణ్ తదితరులు ఉన్నారు.

## భూ కబ్జాకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారి కర్ణావత్ వెంకన్న (డీఎఫ్ఓ) పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

### భూక్య శ్రీను నాయక్

### కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 18 జిల్లా ఎస్పీ కార్యాలయంలో గిరిజన వారసత్వ భూములను కబ్జా కు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారి కర్ణావత్ వెంకన్న బాగోతం గురించి ఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం శనిగపురం రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్ 274 లో బీసీ కాలనీలో మా తాతలకు 16 ఎకరాల భూమి 1974 వ సంవత్సరం నుండి 38/ఇ, టెనేన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన మా తాతల వారసత్వ భూములను ఫారెస్ట్ అధికారి కర్ణావత్ ఎంకన్న (డి ఎఫ్ ఓ) తన అంగ బలంతో, అధికారుల అండదండలతోటి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, అధికారులను ప్రలోభ పెట్టి, తన అధికార బలాన్ని ఉపయోగించి మాకు ఉండబడిన వారసత్వ భూములను తన భార్య అయిన కర్ణావత్ రాదాబాయి పేరు మీద ఎ,,1: 20 గుంటల భూమిని పట్టా చేయించుకుని ఆ భూమిలో దాదాపు 20 గుంటల భూమిలో తన ఇంటి నిర్మాణాన్ని నిర్మించుకుని మిగతా భూమిని తెల్ల పేపర్లు పై గీతలు గీసుకొని ప్లాట్లుగా చేసి అమ్ముకున్నాడు. ఆ తరువాత అదే ఎ,,1: 20 గుంటల భూమి పట్టా అందరికీ చూపించుకుంటూ దాదాపుగా మరో 2 ఎకరాల మా వారసత్వ భూమిని ప్లాట్లుగా చేసుకుని అమ్ముకుంటూ వచ్చే డబ్బులతో గతంలో రెవెన్యూ అధికారులను అటు పోలీసు అధికారులను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తన అధికార బలంతో మా భూములను అక్రమంగా అన్యాయంగా కబ్జా చేసుకుంటూ అమ్ముకుంటున్నాడు. కర్ణావత్ రాధాబాయి గారికి ఏ విధంగా సర్వేనెంబర్ 274లో ఎ,,1: 20 గుంటల భూమి ఏ విధంగా సంక్రమించిందని సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా రెవిన్యూ వారు కర్ణావత్ రాధాబాయికి సంబంధించిన ఏ విధమైన ఆధారాలు కానీ లింకు డాక్యుమెంట్లు కానీ లేవని లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రెవిన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారి కర్ణావత్ వెంకన్న పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని, అతనిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని కోరారు

# రాజ్యాలు ఏలిన మాదిగలు అంటరానివాళ్ళు ఎలా అయినారు

### కొమ్ము.. సైదులు. మహారాజ్



జన సముద్రం న్యూస్ నల్లగొండ మార్చి 18 భారతదేశంలో చెప్పబడుతున్న సనాతన ధర్మం (హిందు), మన కుటుంభ చరిత్ర అని, ఇతిహాసాలు చదివిన మాదిగ మేధావులు చెప్పుతున్నారు. సనాతన ధర్మంలో మాదిగలు, ఆదిజాంబవుని వారసులు, అరుంధతి మన ఆడపడుచు అని, తరతరాలుగా మాదిగ కులపెద్దలు చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ విషయం కూడా పుస్తకాలలో అక్కడక్కడా వ్రాయబడినది. ఆదిజాంబవ వంశ పరంపరలో, రుద్ర మహాముని పౌత్రుడు (మనువడు), కర్దమ ప్రజాపతి. ఈయనను మాతంగ మహర్షి అని కూడా అంటారు. ఈ మాతంగ మహర్షి నుండే మాదిగ వచ్చినదని పండితులు చెప్పు తున్నారు. మాతంగ మహర్షి నవ (9) పుత్రికలలో ఒకరు అరుంధతి. భారతీయ సమాజంలో ఎంతో పవిత్రము గా పూజించే స్త్రీ మూర్తిగా. అంతటి పవిత్రమైన వంశీయులైన మాదిగలను, గత కొన్ని వందల సంవత్సరాలుగా, అంటరాని వాళ్ళని, సభ్యసమాజానికి దూరంగా పెట్టి, చాలా నీచముగా చూడటం జరుగుతున్నది. మాదిగలు అంటరానివాళ్ళు అనే విషయం సనాతనధర్మంలో ఎక్కడా వ్రాయబడలేదు.భారతదేశాన్ని ఏలిన రాజవంశాలలో, మాదిగ రాజులు చాలా గొప్పవాళ్ళు. దేశభక్తి కలిగిన వారు. సనాతన ధర్మానికి పునాదులు, పోషకులు. అంతేకాదు, సనాతన ధర్మంలో ఉన్న వైరుధ్యాలు శైవం, వైష్ణవం, తర్కం, జైనం మరియు బౌద్ధం వంటి వాటిని సరిదిద్దుటకు, ఒకే ఆలయంలో శివుణ్ణి, విష్ణువును పెట్టి, జైన, బౌద్ధ తరహాలో నిర్మాణ క్రియ చేసినారు మాదిగ రాజులు. అందుకు ఉదాహరణ కాశ్మీర్ ను ఏలిన (850-1050), ఉత్పల సామ్రాజ్య సారధి, అవంతేశ్వరవర్మ నిర్మించిన అవంతేశ్వరస్వామి ఆలయం, కాశ్మీర్ లో నేటికిని నిలు వెత్తు సాక్షముగా ఉన్నది. నేడు గుజరాత్ గా పిలవబడే ప్రాంతంలో ఛంద్రవతి పట్టణాన్ని రాజధానిగా చేసుకొని ఏలిన చవార్ రాజవంశం. వీరినే అహిర్వార్ అని కూడా అంటారు. వీరు సుమారుగా 600 నుండి 1200 వరకు ఆ ప్రాంతాన్ని పాలించా రు. వీరిలో గొప్పవాడు రాజా చవార్ సేన్. వీరు రాజస్థాన్ ను ఏలుతున్న బొప్పరావల్ రాజవంశీయులతో ఇయ్యం పొత్తు కలిగి ఉండేవారు. బొప్పరావల్ రాజు, రానాసంగ మరియు ఆయన భార్య ఝాళి రాణి, సంత్ శిరోమణి గురు రవిదాస్ గారికి మహాభక్తులు. ఈ రెండు ఉదాహరణకు మాత్రమే చెప్పటం జరిగింది. ఇంతటి విశిష్టత కలిగిన మాదిగ రాజులు, గత వెయ్యి సంవత్సరాల వ్యవధిలో, భారతదేశంలో జరిగిన మార్పు లకు భలి పశువులుగా మారినారు. అంటరానివాళ్ళుగా పరిగణించబడుతున్నారు. ఇందులో తురకల వెన్ను పోటు, ఆంగ్లేయుల విభజన పోటుతోపాటు, స్వదేశంలో ఉన్న, నీతిమాలిన, దేశద్రోహులైన కొందరు రాజులు, స్వార్థంతో విదేశీయులకు అమ్ముడుపోవటం ఒక కారణం. మాదిగ రాజులు మతం మారటానికి ఇష్టపడక పోవటం మరొక కారణం. దేశం కోసమే బ్రతుకుతాం, ధర్మం కోసం ప్రాణమిస్తాం అని నినాదాలు చేసిన మహనీయులు, మాదిగ జాతిలోనే ఉన్నారు. అంతటి మహాదేశభక్తి, మహోన్నత వ్యక్తిత్వం, నీతి నిజాయతీకి మారుపేరైన మాదిగలు, పోగొట్టు కున్న రాజ్యాన్ని, తెరిగి పొందే రోజులు దగ్గరపడుతున్నాయి అనుటలో సందేహమే లేదు అని కొమ్ము సైదయ్య ఓ ప్రెస్ మీటింగులో అన్నాడు.

# శ్రీనివాస్ రాథోడ్ ను ఘనంగా సన్మానించిన సినీ ఇండస్ట్రీ సీనియర్ నటుడు డాక్టర్ మురళీమోహన్

**సినిమా రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మురళీమోహన్**

**అట్టహాసంగా ఎల్.వి ప్రసాద్ ఆడిటోరియం ల్యాబ్ లో సన్మాన కార్యక్రమం**

**సీనియర్ సినీ నటుడు మురళీమోహన్ అన్ని రంగాలలో విజయం సాధించారు**

**సినీ నటుడు శ్రీనివాస్ రాథోడ్**



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చ్ 18:- సినిమా రంగంలో మరియు వ్యాపార రంగంలో మరియు రాజకీయ రంగంలో అంచెలంచెలుగా ఎదిగి సినీ ఇండస్ట్రీలో 50 సంవత్సరాల పాటు విజయవంతంగా సినీ జీవితాన్ని గడిపినటువంటి డాక్టర్ మాగంటి మురళీమోహన్ కు ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో బంజారా హిల్స్ లోని ఎల్ వి ప్రసాద్ ఆడిటోరియం ల్యాబ్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా...బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ సినీ ఇండస్ట్రీలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో ఒకసారి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రెండు సార్లు వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా... సినీ నటుడు డాక్టర్ మురళీమోహన్ చేతుల మీదగా ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో శ్రీనివాస్ రాథోడ్ కు షాలువ కప్పి మెమొంటో షీల్డ్ తో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ.... అన్ని రంగాలలో విజయం సాధించినటువంటి గొప్ప నటుడు మాజీ మా అధ్యక్షుడు డాక్టర్ మురళీమోహన్ చేతుల మీదుగా నాకు ఘన సన్మానం జరగడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మురళీమోహన్ 33 ఏళ్ల వయసులో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఎన్నో విజయాలు సాధించడమే కాకుండా వ్యాపారంలో జయభేరి రియల్ ఎస్టేట్ స్టార్ట్ చేసి ఎన్నో అపార్ట్మెంట్స్ కట్టి రాజకీయ రంగంలోను ఎన్నో విజయాలు సాధించిన మురళీ మోహన్ మనకు తెలియని ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది ప్రజల మన్ననలు పొందారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో బోనకల్ గ్రామానికి గుర్తింపు లభించేలా ప్రయత్నం చేస్తానని శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ టి పి సి ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగా, కార్యదర్శి వర్మ పాకాల పాటి, ప్రముఖులు దామోదర ప్రసాద్, తుమ్మల ప్రసన్నకుమార్, తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఏ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, కార్యదర్శి నూకరాజు, సహకార దర్శి రజిని శ్రీ కాళ, రామ్మోహన్, ఆర్గనైజింగ్ కెపి రెడ్డి, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కొత్త రంగుల ప్రపంచం హీరోయిన్ శిలు , హీరో క్రాంతి, ప్రముఖ సినీ నటులు, టీవీ ఆర్టిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు బెంగళూరులో ఇండియా ఎక్సెలెన్స్ అవార్డు 2024

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 18



గత 30 సంవత్సరాలుగా విద్యా, వైద్యం, ఆరోగ్యం మరియు స్వావలంబన తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరంతర సేవలు అందిస్తున్న డాక్టర్ పరికి పండ్ల అశోక్ కు ప్రతిష్టాత్మక సంస్థ బ్లింద్ విండ్ వారిచే 2024 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అందించే ఇండియా ఎక్సెలెన్సీ అవార్డు-2024 ను ఆదివారం నాడు బెంగళూరు ఎయిర్ పోర్టు వద్దకల తాజ్ హోటల్లో ప్రముఖ బాలీవుడ్ నటి అమృత రావు చేతుల మీదుగా అందుకున్నారు. దేశవ్యాప్తంగా పలు రంగాలలో నిరంతర సేవలందిస్తున్న వారికి అందించే ఇండియా ఎక్సెలెన్సీ అవార్డును తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశోక్ ఒక్కరే అందుకోవడం సంతోషదాయకమని డాక్టర్లు, బీసీ సంఘం నాయకులు, మిత్రులు, కుల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి మార్చి 18 జన సముద్రం ( న్యూస్,) హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతం నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించినారు అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్సీ కార్పొరేషన్ నాగరి గారి మాట్లాడుతూ ఎస్సీల్లో ఉండబడే ప్రతి ఒక్క కుటుంబాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆదుకొని వారి యొక్క ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం తోడ్పడుతానని ఇచ్చిన మాట కాంగ్రెస్ తప్పదని మాట ఇచ్చిందంటే నిలబెట్టుకుంటుంది తప్ప మాట తప్పదనే విధంగా ఎస్సీ కార్పొరేషన్ కు నీ విధాలుగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన వారిలో ఎస్సీ డిపార్ట్మెంట్ అనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ అంబాల స్వామి చల్ల మల్లికార్జున్ ఆరూరి సాంబన్న నందిపాక భాస్కర్ తలకోట్ల రమేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



## శ్రీకాంత్ గౌడ్ ని శాలువా సన్మానించిన బోనకల్ మండలం కాంగ్రెస్ నాయకులు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చ్ 18:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ని బోనకల్ మండల బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన కందుల పాపారావు తన సహచరులతో కలిసి తెలంగాణ గాంధీ భవన్లోని శ్రీకాంత్ గౌడ్ ని పర్సనల్ ఛాంబర్ లో శాలువా, బొక్కెలతో సన్మానించి బోనకల్ మండలం తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నాపై నమ్మకంతో రాష్ట్ర బీసీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర పార్టీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్ర బీసీ సోదరులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని శ్రీకాంత్ గౌడ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, వారి సహచరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బీసీ బ్యాక్వార్డ్ క్లాస్ డెవలప్మెంట్ చైర్మన్ గా జెరిపెటీ జైపాల్

శేరిలింగంపల్లి మార్చ్ 18 జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెరిపెటీ జైపాల్ గారి కి రాష్ట్ర బీసీ బ్యాక్వార్డ్ క్లాస్ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమితులు అయినందుకు వారికి శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ్,కవిరాజ్,దుర్గేష్, సాయికిషోర్,నర్సింగ్ రావు,సూర్యారాథోడ్, మోసిన్,రాజేందర్,తరపున హృదాయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం,మున్సిపాలిటీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచంపల్లి మండలం, మున్సిపాలిటీకి చెందిన నాయకులు పద్మశాలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తడక రమేష్,కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి,మాజీ యంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి,మైల అయిలయ్య,మాజీ వార్డ్ మెంబర్ కోయడ శ్రీనివాస్ గౌడ్,మద్ది మదుసూదన్ రెడ్డి,ఎలగందుల నర్సిమ్హ,ఎడ్ల లింగస్వామి,మాజీ సర్పంచ్ తింగల్ కార్ వెంకటేష్,మాజీ సర్పంచ్ ఆకుల శ్రీలతా మదుసూదన్,పెద్దల బాలయ్య,కొట్టం ప్రకాష్ రెడ్డి,కొట్టం వేమన్ రెడ్డి,కొట్టం శ్రీనివాస్ రెడ్డి,గుత్త శేఖర్,కొమరెల్లి ప్రతాప్ రెడ్డి మరియు 150 మంది బీఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పాల్గోన్న మండలపార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మర్రి నరసింహ రెడ్డి,జిల్లా నాయకులు రాఘవ రెడ్డి,మదుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## 9 సంవత్సరాల కిందట కాలిపోయిన ఇంటిలోని వస్తువులు

2015 డిసెంబర్లో తన ఇంటి ఎదుట ఉన్న విద్యుత్ స్తంభంపై తీగలు విద్యుత్ సర్క్యూట్ అయ్యి గుడిసెతోపాటు ఇంట్లోనే సామాగ్రి రూ.4 లక్షల నగదు కాలి బూడిద అయ్యాయి గూడు కట్టుకుందామని పైసా పైసా కూడా పెట్టిన సొమ్ము అగ్నికి హాహుతి కావడంతో కోటిలింగం కుటుంబం వీధిన పడింది అగ్ని ప్రమాదంలో గూడ్స్ లో ఉన్న 50 బస్తాల ఓరి ధాన్యం భూమి పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డులు బట్టలు వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి



## జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 25 మంది గైర్హాజరు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 51 పరీక్ష కేంద్రాల్లో జరిగిన పదోతరగతి వార్షిక పరీక్షల్లో 25 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి తెలిపారు.మొత్తం 9159 మంది విద్యార్థులకు గాను 9134 మంది హాజరయ్యారని వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



## ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు అలసత్వం వహించరాదు:: జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి కళావతి భాయ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ , మార్చి.18ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ అన్నారు. జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ సోమవారం ఐ.డి.ఓ.సి. లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు , ప్రోగ్రాం ఆఫీసర్స్ తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, కుష్టు నిర్మూలన కార్యక్రమంలో చేపడుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని , రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని, రానున్న వేసవి కాలంలో ఓ ఆర్ ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసి, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, మంగమ్మతదితరులు పాల్గొన్నారు.

# రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో విలేకరుల పాత్ర క్రియాశీలకమైనదని గవర్నర్ గారి సంభోదన

**లోక్ సభ ఎన్నికల్లో... -అవినీతి,హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి**

**పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్**

**కోల్ కతాలో ప్రారంభమైౖ ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు**



జన సముద్రం న్యూస్ (హుజరాబాద్): కలకత్తా: లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్



హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.

# ఆపన్న హస్తం కోసం తొమ్మిదేళ్లు ఎదురు చూపులు

**కనుకరించని అధికారులు - ప్రజాప్రతినిధులు**

**నారాయణ గూడెం లో తొమ్మిదేళ్ల క్రితం విద్యుత్తు సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం**

**గూడు నిర్మించుకుందామని కూడబెట్టుకున్న రూ. 4 లక్షలు అగ్ని కి హాహుతి**

**తొమ్మిదేళ్లు గడిచిన ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు**

**ఏడడుగుల బంధం పూరి గుడిసెలోనే జీవనం**

**ప్రజా ప్రతినిధులు. అధికారుల వాగ్దానాలు నీటి బుడగలేనా**

జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి మార్చి 18 కోదాడ నియోజకవర్గం మునగాల మండలంలోని నారాయణ గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం కోటిలింగం. సైదమ్మ జీవనం కొనసాగిస్తున్నారు. అప్పన్న హస్తం కోసం తొమ్మిదేళ్లు గడిచిన కోటిలింగం. సైదమ్మ కుటుంబం కన్నీటి గాథ.. బతుకుదెరువు భారమై కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు. ఆరోగ్యం సహకరించక ప్రతిక్షణం మనోవేదనతో బాధపడుతున్న కోటిలింగం కుటుంబం దీనగాథను వారి కుటుంబ పరిస్థితులను చూసి మనసున్న ప్రజాప్రతినిధులు. అధికారులు ఆలోచన చేయండి. వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సాయం చేయమని కోరుకుంటున్నారు. వివరాలలోకి వెళితే గడ్డం కోటిలింగం కుటుంబం గ్రామంలో గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు 2015 డిసెంబర్ లొ తన ఇంటి ఎదుట ఉన్న విద్యుత్ స్తంభంపై తీగలు విద్యుత్తు సర్క్యూట్ అయి గుడిసెతోపాటు ఇంట్లోనే సామాగ్రి. రూ. 4 లక్షల నగదు కాలి బూడిదయ్యాయి. గూడు కట్టుకుందామని పైసా పైసా కూడబెట్టిన సొమ్ము అగ్నికి ఆహుతి కావడంతో కోటిలింగం కుటుంబం వీధిన పడింది. అగ్ని ప్రమాదంలో గుడిసెలో ఉన్న 50



బస్తాల వరి ధాన్యం. భూమి పట్టాదార్ పాస్ పుస్తకం. ఆధార్ కార్డు లు. బట్టలు. వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆనాటి ప్రభుత్వం నుంచి తమకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని అధికారులు. ప్రజాప్రతినిధులను వేడుకుంది కోటిలింగం కుటుంబం. హుటా హుటిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇల్లు కట్టిస్తామని వాగ్దానాలు చేశారే కానీ అప్పటి నుండి పలకరించే నాథుడే కరువయ్యారు. ఇక ప్రభుత్వం సాయం చేస్తుందని ఆనాటి నుండి 9 ఏండ్లుగా ఆశగా ఎదురుచూస్తున్నారు కోటిలింగం దంపతులు. నాటి నుంచి నేటి వరకు అదే స్థలంలో మరో గుడిసె ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వర్షం వస్తే గుడిసెలో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వంలోనైనా ఇల్లు కట్టిస్తారని ఆశగా తొమ్మిదేళ్ల నుంచి ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు. అధికారులు చొరవ తీసుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు



## క్రీ, శే, లకుమారపు రత్నామాల జ్ఞాపకార్థం రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న... కుటుంబ సభ్యులు

జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి మార్చి 18 ఇటీవల కాలంలో గుండె పోటు హఠాత్తు మరణానించిన మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు వ్యాపారవేత లకూమారపు వర ప్రసాద్ సతీమణి కీ,శే, లకుమారపు రత్నామాల జ్ఞాపకార్థం రిక్షా కార్మికుల ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు వ్యాపారవేత్త లకూమారపు వర ప్రసాద్, నాగరాజు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల పేద ప్రజలకు నా సతీమణి రత్నమాల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శీను, శంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## అనంత లో మొదలైన ఎన్నికల ప్రచార పర్వం

జన సముద్రం న్యూస్,18మార్చి,అనంతపురం. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురము నియోజకవర్గ పరిధిలో స్థానిక శాసన సభ సభ్యులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారు రానున్న ఎన్నికలలో మరొక్కసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన సందర్భంగా, అనంతపురము 20 వ వార్డు నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు, శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారితో పాటు గడప గడప తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ-అభివృద్ధి పథకాలను, రానున్న రోజుల్లో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వం ఏర్పడాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్రజలందరూ రానున్న ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వం అండగా నిలిచి శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారిని ఎమ్మెల్యే గా గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వివిధ కార్పోరేషన్ చైర్ పర్సన్లు, డైరెక్టర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో శ్రీరాముని అవతారంలో హనుమంత వాహన సేవ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 18 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవంల్లో భాగంగా 8వ రోజు స్వామి వారు శ్రీరాముని అవతారంలో హనుమంత వాహన అలంకరణ సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు.హనుమంతుడిపై కోదండ శ్రీరామచంద్రుని రూపాన్ని భక్తులు దర్శించి తరించారు.ఆలయ పురవీధుల గుండా స్వామి వారిని మేల వాయిద్యాలు,కోలాట నృత్యాలతో ఊరేగించారు.అర్చక పండితులు స్వామివారి అవతార విశేషాలను భక్తులకు వివరించారు.



## అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారిని" కలిసిన రైల్వే కోడూర్ పట్టణ మహిళలు

**రోజురోజుకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో**

**ఉన్న తెలుగుదేశం అభిమానులు..**

**మరియు మహిళలు "తెలుగుదేశం నారీమణులుగా"**

**తండోపతండాలుగా "ముక్క వారి ఇంటి వైపు పయణం"**

**"వైజయంతి" ఆధ్వర్యంలో 50 మందికి పైబడి తెలుగు**

**యువతనారీమణులతో "అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మి వారిని కలవడం"**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చ్ 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణంలో మహిళలు తెలుగుదేశం బాట పట్టారు.. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం చేసిన అన్యాయాలను వివరిస్తూ.. ! ముందు ప్రభుత్వంలో మహిళా లోకానికి చంద్రన్న చేసిన మంచిని చాటి చెబుతూ....కోడూరు టౌన్ లోని ఉంగరాల నగర్ . సూర్య నగర్. రంగనాయక పేట. పగడాలపల్లి. మొదలగువారు, "వైజయంతి" ఆధ్యర్యంలో రైల్వే కోడూర్ పట్టణ మహిళలతో భేటీ అయిన రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జి ముక్కా రుపానంద రెడ్డి సతీమణి "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి అమ్మ వారుని కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో.గిరిధర్, సుష్మిత, మాధవి, జ్యోతి, స్వప్న తెలుగుదేశం వీర మహిళలు, తెలుగుదేశం అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం మాటలు చెప్పడమే తప్ప...! చేసేది ఏమీ లేదు

**నాలుగు తూర్లు ఎమ్మెల్యే గెలిచినా... రైల్వే కోడూరు**
**లోని ఎస్టి కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారం ఎప్పుడూ**
**సిద్ధారెడ్డిపల్లి పంచాయతీ మల్లాలమ్మ**
**ఎస్టి కాలనీ వాసులకు...త్రాగునీటి సౌకర్యం గ్రామ వసదలు కల్పించాలి**
**భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ జ్యోతి చిన్నయ్య డిమాండ్**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:- మార్చి 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేలి మండలంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిట్వేలి మండల కార్యదర్శి కేశం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజుసిద్ధారెడ్డిపల్లి పంచాయతీమల్లాలమ్మ ఎస్టీ కాలనీ గ్రామ సమస్యలను గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగినదిఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరుకావడం జరిగినది, ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ నిరుపేదయినటువంటి వాళ్లకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంతమంది అధికారులు మారిన ఎస్టి గ్రామాలు యాడ వేసిన గొంగడి ఆడే అన్నట్లు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు,ఎస్టి గ్రామాలలో ఏ ఒక్క గ్రామంలో కూడా సమస్యలు పరిష్కారం చేయకుండా ఎస్సీ .ఎస్టీ. బీసీలు నిరుపేద అయినటువంటి వారికి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప పనులు చేయడం లేదని అన్నారు సిద్ధారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మల్లాలమ్మ ఎస్టీ ఎగవ కాలనీ లో త్రాగునీరు. వీధిలైట్లు. కొంతమందికి ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు ఈ సమస్యలు గురించి ఎన్నోసార్లు గ్రామస్తులు పంచాయతీ యంత్రాంగం దృష్టికి రెవెన్యూ యంత్రాంగం దృష్టికి గ్రామస్తులుతీసుకుపోయిన కూడా ఏ ఒక్కరు కూడా గ్రామ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఎస్టీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు ఎస్ టి కాలనీ సమస్యలను గ్రామ వాలంటీర్లు. పంచాయతీ సెక్రెటరీ. రెవెన్యూ విఆర్వోలు ఎవరు కూడా ఆ గ్రామాల్లోకి పోయి వాళ్ల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు ఇప్పటికైనా పై అధికారులు మల్లలమ్మ ఎస్ టి కాలనీ వసతులను వెంటనే స్పందించి కాలనీ లోకి పోయి ఆ నీటి సమస్యలను వీధిలైట్లను ఆ గ్రామానికి తదుపరి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. అల చేయని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్రామస్తులను కలుపుకొని ఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము హెచ్చరిక చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు సి నాగమణి. ఏ మాధవి. చి రేవతి. ఏ రాధ. గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## కోయ్యాలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,



మార్చి 18, ఏలూరు జిల్లా,కోయ్యాలగూడెం మండలంలో కోయ్యాలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల కొయ్యలగూడెం నందు ది.16-03-24 వ తేదీన L.శ్యాం కుమార్ ప్రిన్సిపాల్ గా జాయిన్ అయినారు. వీరు గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏలూరు నందు జూనియర్ లెక్చరర్ ఇన్ ఒకేషనల్ గా పని చేస్తూ ప్రమోషన్ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల కోయ్యలగూడెం నందు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా జాయిన్ అయినారని నల్లజర్ల. శ్రీహరి కృష్ణ ప్రిన్సిపాల్ (FAC) తెలియజేశారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వోడితలప్రణవ్

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చ్ 18:

హుజురాబాద్ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన గోస్కుల సారయ్య అనారోగ్యంతో ఎం జి ఎం లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందరు. సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రణవ్ బాబు వెంట నాయకులు సొల్లు బాబు, గాలి నరేష్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## లోకసభ ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని బ్యాంకర్ల సమావేశంలో మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 18 లోకసభ ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని బ్యాంకర్ల సమావేశంలో మల్కాజిగిరి - 07 పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వి సి హాల్ లో ఎన్నికల వ్యయమానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్దేశించారు. నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యు ఆర్ కోడ్ ను తప్పని సరిగా చూపించాలని కలెక్టర్ అన్నారు. నగదు లావాదేవీలు, రవాణ చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్ధేశించారు. అలాగే యాభై వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జతచేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగా నివేదిక సంబంధిత ఎల్డీఎమ్లకు అందచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పెద్దపలుగు తాండ గ్రామ పంచాయతి బానోతు బిచ్య తండ్రి సరియా సోమవారం రోజున మధ్యాహ్న సమయంలో తన బావి దగ్గర బోర్ వేయడానికి వెళ్లి షాటర్ దగ్గర కరంటు షాక్ తగిలిన అతనిని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.హాస్పిటల్లో డాక్టర్లు అతను చనిపోయారని నిర్ధారించడం జరిగింది.



## దేవరకొండ మండలం తాటి కోలు వాగులో ఇసుక డంపులు సీజ్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ18దేవరకొండ మండలం తాటికోలు వాగు పక్కన ఉన్న అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులను గ్రామస్తులు సోమవారం గుర్తించి రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. రెవెన్యూ అధికారులు ఇసుక దంపుల వద్దకు చేరుకొని విచారణ చేసి ఇసుక దంపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి మాట్లాడుతూ. అక్రమంగా ఇసుక తరలించడం వల్ల వాగు ఎండిపోయినది అక్రమంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.






## పార్లమెంట్ ఎన్నికలు వెలువడిన నేపథ్యములో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం

**ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్ ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 18 పార్లమెంట్ ఎన్నికలు వెలువడిన నేపథ్యములో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్ ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం సి ఎం సి పనితీరును సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సంబందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నాగాంజలి తదితరులు పాల్గొన్నారు.

## కోయ్యాలగూడెం మండలంలో పదవ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, మార్చి 18, ఏలూరు జిల్లా కొయ్యాలగూడెం మండలంలో 2023-2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయని ఈ పరీక్షలకు కోయ్యాలగూడెం మండలం నుండి 1094 మంది విద్యార్థులకు 946 (86.47%) మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి జే సురేష్ బాబు తెలియపరిచినారు. మొత్తం పరీక్షా కేంద్రాలు కోయ్యాలగూడెం మండలంలో 5 ఉండగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కోయ్యాలగూడెం నందు 211 మంది విద్యార్థులకు 191 మంది విద్యార్థులు (90.52%),జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పరింపూడి నందు 240 మంది విద్యార్థులకు 218 మంది విద్యార్థులు (90.83%), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కన్నాపురం నందు 263 మంది విద్యార్థులకు 234 మంది విద్యార్థులు (88.97%),మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బయ్యనగూడెం నందు 286 మంది విద్యార్థులకు 255 మంది విద్యార్థులు (89.16%), ఆగ్జీలియం ఉన్నత పాఠశాల, గవరవరం నందు 94 మంది విద్యార్థులకు 48 మంది విద్యార్థులు (51.06%), హాజరైన్నారని మండల విద్యాశాఖ అధికారి జె సురేష్ బాబు తెలియజేశారు.



## తెలుగుదేశం పార్టీ ని గెలిపిద్దాం ఆంధ్ర రాష్ట్రా అభివృద్ధి కి బాటలు వేద్దాయిగోగులమూడి రాము

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. మార్చ్.18. రానున్న ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ని గెలిపించే దిశగా పని చేయాలనీ జై మాల మహానాడు అధ్యక్షులు గోగులమూడి రాము పిలుపునిచ్చారు అభివృద్ధి అంటే నే చంద్రన్న చంద్రన్న అంటే నే అభివృద్ధి బహుజనుల అభివృద్ధి కలలసాకరం కేవలం చంద్రన్న వలనే సాధ్యం కార్పొరేషన్ ద్వారా ఎన్నో కుటుంబ ము లకు అండగా నిలిచి అంబేద్కర్ విధేసి విద్య ద్వారా ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన ఘనత చంద్రన్న దే తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి భావితరాల కు భవిష్యత్తు కోసం ముందు చూపు తో ఓటు అనే ఆయుధం తో తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని తెలియచేసారు జై మాల మహానాడు అధ్యక్షులు గోగులమూడి రాము ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ మహా కూటమి ని గెలిపించాలని గెలుపు దిశగా పనిచేయాలని తెలియచేసారు



## గుంతకల్ పట్టణం లో తెదేపా క్యాంప్ కార్యాలయం ప్రారంభం

జన సముద్రం న్యూస్,18మార్చి,గుంతకల్.గుంతకల్ పట్టణములో గుమ్మనూరు జయరాం గారి ఆదేశాల మేరకు పట్టణములో కసాపురం రోడ్ నందు అయ్యప్ప స్వామి గుడి వద్ద మన గుమ్మనూరు జయరాం గారి క్యాంపు కార్యాలయన్ని గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయనా, గురికారీ వీరాంజీ,కోడి శీనా 8 వ వార్డ్ , పెంచిలపాడు వెంకటేష్, గుణ 2 వ క్లస్టర్, లక్ష్మీనారాయణ 9 వ వార్డ్ , రమేష్ 6 వ వార్డ్ , గణేష్ 5 వ వార్డ్, నారాయన 7వ వార్డ్ కౌన్సలర్స్ తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరన

జనసముద్రం న్యూస్, సీతమ్మధార,విశాఖపట్నం,మార్చ్18,షటోకాన్ అకాడెమీ అద్వార్యాన సీతమ్మధర యస్ ఎఫ్ ఎస్ స్కూల్ లో మార్షల్ ఆర్ట్స్ గ్రేడింగ్ టెస్టులు నిర్వహించడం జరిగింది టెస్టులలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు వారి ప్రతిభను ఆధారం గా సర్టిఫికెట్లు బహూకరించడం జరిగింది,, .ఈ కార్య క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ గారు విద్యార్థులను ఉద్దేశించి క్రమ శిక్షణ తో చదువుతో పాటు ఆట పాటలు కరాటే వంటి విద్యాలో కూడ నేటి విద్యార్థులు రాణించవలసిన అవసరం ఉందని సూచించారు తదుపరి విద్యార్థులకు బెల్ట్ లు, సర్టిఫికెట్లు బహుకరించారు. మరియు ఈ విద్యాని నేర్చుకో వటానికీ ప్రోత్సాహంచిన తల్లిదండ్రులను అభినందించారని సంస్థ చీఫ్ కోచ్ మరియు ఎగ్జామినర్ బి. రాజ్యురరావు తెలియ జేశారు.




## దేవరకొండ మండలంలో ఫ్లెక్సీలు తొలగింపు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:18దేవరకొండ మండలంలో ఫ్లెక్సీలు తొలగింపు పార్లమెంటు ఎన్నికల కావడంతో దేవరకొండ మునిసిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, డిండి రోడ్డు, ప్రధాన రహదారిపై పలు రాజకీయ పార్టీల జెండాలు ప్రకటన ఫ్లెక్సీలు తొలగించారు. శిలాఫలకాలు దిమ్మలు కనిపించకుండా ముసుకులు వేశారు. పట్టణం విస్తరించి ఉండటంతో ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తాము అన్నారు...





## ప్రజాగళం మహాసభ కు తరలి వెళ్ళిన మాచర్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, మార్చి 18, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రజాగళం మహాసభ కు మాచర్ల తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి "జూలకంటి బ్రహ్మానంద రెడ్డి" తో ప్రజాగళ%శీ% కార్యక్రమానికి మాచర్ల పట్టణం నుంచి కార్లు,ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ బస్సులులో దాదాపు 150 వెహికల్స్ లో బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు,యూనిట్ ఇన్చార్జ్ లు, బుత్ ఇంచార్జ్ లు, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరిగింది.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం

### ఏర్పాటు చేయటానికి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### కుందారపు విజయ్ యాదవ్

### బీసీ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ18 బ్రాహ్మణ పల్లి గ్రామంలో నూతన మహిళా సంఘం సావిత్రిబాయి పూలే సంఘం ఏర్పాటు చేయడానికి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు సంఘం ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుందార విజయ యాదవ్ గారు అన్నారు, దేశ సంఘసంస్కర్త జ్యోతిబాపూలే గారి భార్య అయిన సావిత్రిబాయి పూలే పేరు మీద మహిళా సంఘం ఏర్పాటు చేయాలని కొంతమంది మహిళలు 2019లో డిండివెలుగు ఆఫీసులో దరఖాస్తు చేసుకోవడం జరిగింది, అన్నారు ,దాదాపు 5 సంవత్సరాలు గడుస్తున్న సంఘం ఏర్పాటు చేయడానికి నిరాకరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ గారు, డి ఆర్ డి ఎ. పిడి చర్యలు తీసుకోవాలని అన్నారు,సంఘానికి సావిత్రిబాయి పేరు పెట్టినందుకు అవమానించిన అధికారులను తక్షణమే తొలగించాలని అన్నారు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుని ఎడల 150 మంది మహిళలతో డిండి వెలుగు ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.



## చిరుధాన్యాల లో ఎక్కువ పోషకాలు . సీ డీ పీ ఓ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:18 దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్షం వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీడీపీవో అనురాధ పాల్గొని మాట్లాడుతూ.. గర్భిణీల ఆరోగ్యం, చిన్నపిల్లల పోషకాహార నియమాల గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాలలో పోషక విలువల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏసీడీపీవో ఖతిజాబేగం, సూపర్వైజర్ చిట్టెమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్క్10 షట్టర్లు టెండర్లు నిర్వహించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 18 మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీ పార్క్ షట్టర్లు 25 సంవత్సరాలనుండి టెండర్లు వేయకుండా అధికారులు కుమ్మకు అయి వారికే రెన్యువల్ చేసుకుంటూ వెళ్తున్నారని ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ బి ఐ ఎస్ టివైస్ ప్రెసిడెంట్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు 3సంవసరాలకు ఒక సారి టెండర్లు నిర్వహించేది పోయి గత 25సంవసరాల నుండి వారికే రెన్వల్ చేయడం ద్వారా మున్సిపాలిటీ కి రావలసిన ఆదాయం తగ్గుతుందని వెంటనే ఆ షట్టర్లు లకు టెండర్లు నిర్వహించాలని కోరారు టెండర్లు నిర్వహించని యెడల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బానోత్ రమేష్ నాయక్ ,రవి నాయక్,బాలు వ్యాఖ్యా నాయక్ రవి పాల్గొనడం జరిగింది




## విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి

### హెల్త్ భాగ్య విద్యార్థులు వినియోగించు కోవాలి

### ప్రిన్సిపాల్ ఎం కే ఆర్ కాలేజ్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:18 దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్ భాగ్య మరియు %ఔజుజ% విభాగాల ఆధ్వర్యంలో సోమవారం హెచ్బీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.రమావత్ రవి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ హెచ్బీ పరీక్షలు చేపించుకోవాలని ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. తదుపరి కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కూడా పరీక్షలు చేశారు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## కరాటే విద్యార్థులను అభినందించిన కౌన్సిలర్ రామ్ గౌడ్ మార్చ్ 18

(జన సముద్రం న్యూస్ ప్రతినిధి

ఫిబ్రవరి 11 నాడు మన హైదరాబాద్ ఎల్బీనగర్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2024 కరాటే పోటీలు జరిగాయి. కరాటే మాస్టర్ బి నరేష్ ఆధ్వర్యంలో మన గండి మైసమ్మ గగిలాపూర్ నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు గండి మైసమ్మ గాగిలాపూర్ నుండి 12 మంది ఫస్ట్ ప్లేస్ ఐదు మంది సెకండ్ ప్లేస్ త్రీ మెంబర్స్ త్రోట్ ప్లేస్ మెడల్స్ స్థానాన్ని సాధించినారు. టీం ఛాంపియన్షిప్ కూడా సాధించారు. దీన్ని డి పోచంపల్లి కౌన్సిలర్ రామ్ గౌడ్ విద్యార్థులకు మెడల్ వేసి సర్టిఫికెట్స్ అందజేశారు . విద్యార్థులను కౌన్సిలర్ రామ్ గౌడ్ అభినందించడం జరిగింది

## ద్వారకాతిరుమల లోభూమంతర్



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ మార్చి 18 ద్వారకాతి రుమలస్థలాలు కబ్జాలు కొండ పోరంబో లో భూములు అక్రమాలు, సర్వే నంబర్ 47 స్థలాలు కబ్జాలు ఈ కబ్జాలకి కొంతమంది , నాయకులు అండదండలు పూర్తి వివరాల్లోకెళ్తే పోలీస్ స్టేషన్ నుండి ద్వారసనపాడు వెళ్లే రోడ్డు పక్కన కోత మిషన్ సుమారుగా ఎనిమిది సెంట్లు నుండి పది సెంట్లు వరకు కబ్జా అయిందని ద్వారకాతిరుమల లో దీనిపై స్పందన కార్యక్రమంలో ఒక గ్రామస్తుడు అర్జీలు ఇవ్వడం జరిగింది, దీనిపై జిల్లా ఆర్డీవో ద్వారకాతిరుమల తాసిల్దార్ కి ఫోన్ కాల్ ద్వారా తెలపడం జరిగింది, తాసిల్దార్ దీనిపై20 రోజుల గడుస్తున్నా , ఈ అర్జీ పైఎందుకు చర్య తీసుకోవట్లేదని అర్జీ దారు మరల అధికారులకు జిల్లా అధికారులకు తెలియపరచడానికి సిద్ధంగా ఉన్నాడు,గ్రామస్తులు దీనిపై మా గ్రామంలో నిరుపేదలు చాలామంది ఉన్నారు, నిరుపేదలకి ఇచ్చే స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న అధికారులు అధికార పార్టీ నాయకులు, పంచాయతీ అప్రూవల్ కూడా లేకుండా వాటర్ ప్లాంట్ నిర్మించారు, పంచాయతీ వారు చూస్తూ ఉండగానే అదే వాటర్ ప్లాంట్ పక్కన అక్రమ కట్టడాలు బిల్డింగులు ఏర్పాటు చేయడం జరుగుతుంది గ్రామస్తులు వాపోతున్నారు, గ్రామానికి ఎంతమంది తాసిల్దార్ లు వచ్చిన తమ పని ముగించుకుని ఎల్లిపోవటం తప్ప, ఈ అక్రమార్కులపై ఇటువంటి చర్యలు తీసుకో పోవడం చాలా దారుణంగా గ్రామస్తులు వాపోతున్నారు, పక్క గ్రామానికి కూడా వచ్చి నిరుపేదలకు ఇచ్చే స్థలాలును కూడా ఆక్రమించుకోవడంతో గ్రామంలో కొత్తగా ఇంటి స్థలాలు పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించపోవటం చాలా ఇబ్బంది పడుతున్నారు, తాసిల్దార్, మరి ఈఆర్ఓ పూర్తి సర్వే చేసి నిరుపేదలకు ఇచ్చే స్థలాలు వారికి ఇవ్వవలసిన బాధ్యత అధికారి ఉంది అని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు, ఏదేమైనా జిల్లా అధికారులకి దృష్టికి తీసుకెళ్లిన ద్వారకాతిరుమల మండలం తాసిల్దార్ మరియు వీఆర్వో ఈ భూమి అక్రమాలు గురించి అక్రమాలు కట్టడాల గురించి ఎందుకు చర్య తీసుకోవట్లేదు అని కొంతమంది గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు, దీనిపై తాసిల్దార్ మరియు విఆర్వోకి ముడుపులు ఏమన్నా తీసుకుంటున్నారు, అనేది గ్రామస్తులు కొన్ని ఆరోపణలు చేస్తున్నారు,




## పేటీఎంలో మన సొమ్ము సురక్షితమేనా..? అనుమానాలకు చెక్ పెట్టాల్సిందే

ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పేటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది.ప్రస్తుత రోజుల్లో భవిష్యత్ అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పెట్టుబడి పెట్టడం పరిపాటిగా మారింది. 2016 నోట్ల రద్దు సమయంలో లైమ్‌లైట్‌లోకి వచ్చిన పేటీఎం ద్వారా కొంత మంది పెట్టుబడిదారులు వివిధ పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టారు. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పేటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది. ఈ ఎఫ్ఏ?క్యూల్లో మన అనుమానాలన్నీ నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి పేటీఎం ఎఫ్ఏక్యూల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పేటీఎం యాప్, దాని సేవలు మార్చి 15 తర్వాత పని చేస్తూనే ఉంటాయా?అవును, వినియోగదారులు ఎటువంటి అంతరాయం లేకుండా పేటీఎం యాప్‌లో సేవలను ఉపయోగించుకోవచ్చు.పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్బాక్స్, కార్డ్ మెషీన్లు సజావుగా పనిచేస్తూనే ఉంటాయా?అవును పేటీఎం క్యూఆర్ కోడ్‌లు, సౌండ్ బాక్స్, కార్డ్ మెషీన్లు కూడా పూర్తిగా పనిచేస్తాయి. ,




## ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను ఎలా మార్చాలి

ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది..ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది. అయితే మొబైల్ నంబర్ లింక్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.




## ఎన్నికల కోడ్ వర్తించదా చిట్వేలి

జనసముద్రం న్యూస్ ,మార్చి 18 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎన్నికల కోడ్ వచ్చినా వెంటనే నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కూడా క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం వలన కే ఎస్ అగ్రహారం పంచాయతీ అంబేద్కర్ సర్కిల్లో జనసేన హోర్డింగ్ నాలుగు రోడ్ల కూడలిలో దర్శనమిస్తుండడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి అలాగే గ్రామ స్థాయిలో కూడా పూర్తిగా గోడలకు అంటించిన స్టిక్కలను తొలగించలేదని తెలుస్తున్నది ఏది ఏమైనప్పటికీ జిల్లాస్థాయి మండల స్థాయి ఉన్నతాధికారులు ఆదేశిస్తున్న ఆదేశాలను గ్రామస్థాయిలో ఉన్నటువంటి అధికారులు తప్పక పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా స్పందించకపోవడం వారు నిర్లక్ష్యానికి ప్రతీకాన్ని చెప్పవచ్చు

# మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ఓబులు వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చి 18 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గాదెల వెంకట్రాంపురం, వాస్తవ్యులు పోలంనేని శివమ్మ పొలంనేని నరసింహులు ముద్దుల కుమారుడు పొలంనేని మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా మోక్షిత్ అవ్వ మంగమ్మ, తాత నరసయ్య మరియు తాత తిరుపయ్య అవ్వ పెంచలమ్మ, పెద్దనాన్న పెంచలయ్య, పెద్దమ్మ వరలక్ష్మి, మేనమామ ప్రసన్న నరసింహులు మోక్షిత్ అన్న దేవేంద్ర చెల్లి వాగ్దేవి బాబాయ్ రవి పిన్నమ్మ రెడ్డమ్మ తమ్ముడు మోహిత్ రామ్ పెద్దయ్య శంకరయ్య పెద్దమ్మ రమణమ్మ తాత సుబ్బయ్య అవ్వ సుబ్బమ్మ మరియు మోక్షిత్ స్నేహితులు రమేష్ దేవేందర్ భరత్ మరియు అనిల్ మేనకోడలు చిట్టితల్లి మేనత్త అమృత కడప వాస్తవ్యులు ప్రస్తుత ఎన్నారై కువైట్ నందు ఉన్న తాత పెద్దలు నారాయణ మరి కొంతమంది గ్రామస్తులు గాదెల వెంకట్రాంపురం వాస్తవ్యులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులను దివ్యాంగులను బాల బాలికలను ఆప్యాయంగా పలకరించి చిన్నారుల మధ్యన మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు పంచిపెట్టారు



అనంతరం రుచికరమైన ఆరోగ్యకరమైన ఖరీదైన అనేక రకాల అన్నప్రసాదములను స్వీట్లు చిన్నారులకు దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేకంగా మోక్షిత్ మరియు వారి తల్లి మరియు వారి తాతగారు ఒక్కొక్కరు ఒక్కొక్క రకం దాదాపు 12 రకాల రుచికరమైన భోజనాలను అందించారు జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ మోక్షిత్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎంతోమంది ఆకలి తీర్చాలని ఆనంద నిలయంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేకంగా మోక్షతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే మోక్షిత్ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే ఎవరైనా పుట్టినరోజులు జరుపుదలచిన అన్నదానం చేయదలచిన వారు సంప్రది ంచవలసిన ఫోన్ నెంబర్లు 9703105755, 7386101853 ,7893603901 ,8688069374, 9440883354